# ★ పొంగు ★

"ఏమయ్యా, ఈ బస్సు యివాళ బయల్దేరదా" అడిగాడు లాల్చీ వేసుకున్నాయన తెలుగు పేపరులో నుంచి తల ఒకింత బయటకు పెట్టి.

"పదకొండింటికి వర్షం వస్తుంది. పది గంటలయినా బస్సు బయల్దేర లేదు. పదకొండింటి లోపల నలభై మైళ్ళు ఎలా ప్రయాణం చేస్తామబ్బా" అంటున్నాడు పెళ్ళి చూపులకు కొడుకుని తీసుకు వెడుతున్న తండ్రి.

అవతలి సీట్లో కూర్చున్న అందమైన అమ్మాయి నున్నటి భుజాలు చూస్తున్నాడు కాబోయే పెళ్ళి కొడుకు

"పోనీవయ్యా-బస్సుని త్వరగా. ఏమిటాలస్యం!" చేతిలో వున్న సెక్స్ పుస్తకాన్ని తెరుస్తూ అన్నాడు ముందు సీట్లో కూర్చున్న విద్యార్థి.

కండక్టర్ అన్నాడు నెమ్మదిగా "డిపో మేనేజర్ గారు వస్తానన్నారు సార్. ఆయన రాగానే బయల్దేరుదాం!"

"అదేమిటి - తొమ్మిదిన్నరకు బయల్దేరాల్సిన బస్సు పదయినా బయల్దేరదు. పైగా డిపో మానేజర్ రావాలంటావ్. ఆయన ఎప్పుడు వస్తాడో ఏమో" తెలుగు పేపరులో నుంచి బయటకు వచ్చిన తల అన్నది.

"వస్తారుసార్!" కండక్టర్ జవాబు.

"బస్సు ఆయన స్వంతంటయ్యా - అసలు ఆయనకోసం యింతమంది ప్రయాణీకులకు ఆలస్యం ఎందుకవాలి?" పెళ్ళికొడుకు తండ్రి అన్నాడు

"అవును మేమంతా ఎందుకు ఆగాలి. పోనీ!" అవతలి సీట్లోని అందమైన అమ్మాయి వంపులను చూస్తూనే ఉన్నాడు కాబోయే పెళ్ళికొడుకు.

"ఉష్ !" అంటూ ఒక వేడి నిట్టూర్పుని విసుగ్గా విదిలాడు ముందు సీట్లోని విద్యార్థి - వేడికథను చదువుతూ

యింకో పావుగంట గడిచింది.

"ఏం బాబూ-మనం యివాళ బయల్దేరతామా అసలు" చదివేసిన తెలుగు పేపరును మడిచేసి అన్నాడు లాల్చీ వేసుకున్న ఆయన

"ఇంటి దగ్గర బయల్దేరే ముందు పిల్లి ఎదురవగానే అనుకున్నాను ఇవాళ ఏదో అశుభం జరుగుతుంది అని వర్షం వచ్చిం తర్వాత పెళ్ళి చూపు లెలాగో అర్థం కావటం లేదు. పోనీ నాయనా కాలాతీత మవుతున్నది!" పెళ్ళికొడుకు తండ్రి.

"ఏమిటయ్యా మరీ యింత ఆలస్యమయితే ఎలా" అని అంటున్న కాబోయే పెళ్ళి కొడుకు, ఆ అందమైన అమ్మాయి పమిట సర్దుకోవటం చూసి, మాటలాపేసి అటే చూస్తున్నాడు.

మధ్య పేజీలో అర్ధ నగ్నంగా వున్న సినిమా తార బొమ్మ ప్రక్కనే ఆవిడ తన వివాహం గురించి యిచ్చిన పవిత్ర అభిప్రాయాన్ని చదువుతున్న విద్యార్థి. తల

---

సత్యం మందపాటి

ఎత్తి "పోనీవయ్యా!" అని అరిచాడు.

"అవును బస్సునిపోనీ-పోనీవయ్యా!" అందరూ అరుస్తున్నారు. ఆలస్యం భరించలేక, ఎండకు పడుతున్న చమటకు తాళలేక.

"ఎలా సార్! నాకు మాట వస్తుంది. ఆయన మా డిపో మానేజర్ గారు."

"అయితే జీప్‌లో పొమ్మనమను. అవేవీ లేకపోతే తర్వాత బస్సులో రమ్మను. అంతే కానీ మమ్మల్నందర్నీ ఆపితే ఎలా!" కోరస్‌గా అన్నారు బస్సులోని జనం

కండక్టర్‌ని నానా మాటలూ అన్నారు.

అతనికి తప్పింది కాదు.

రెండుసార్లు గంట కొట్టాడు

ప్రక్కనే వున్న డ్రయివర్ వచ్చి ఇంజన్ స్టార్టు చేశాడు

బస్సు పెద్ద శబ్దం చేస్తున్నది.

కానీ కదలలేదు

అయిదు నిమిషాలయింది.

"పోనీవయ్యామళ్ళీ ఆగావేం!"నాలుగు కంఠాలు అన్నాయి ఒకేసారి

"ఆయన రావాలి సార్!" ఈసారి డ్రయివర్ అన్నాడు

"ఆయన ఎవరయ్యా మధ్యలో. నీకు ఆఫీసరయితే మాకేం కాదు మర్యాదగా బస్సుని కదుపు" అరిచాడు విద్యార్థి, చేతిలోని పుస్తకాన్ని ప్రక్కనపెట్టి

"కొంచెం ఆగండి సార్" కండక్టర్ అన్నాడు.

"ఏమిటి ఆగేది. అయిదు నిముషాల్లో బస్సు కదలకపోతే రిపోర్టు యిస్తాం" అన్నాడు తెలుగు పేపరు ఆయన.

కండక్టర్ చిన్నగా నవ్వాడు "రిపోర్టు డి.యం. గారికే యివ్వండి సార్!" అన్నాడు.

"ఏం నవ్వులాటగా వుందా. అయిదు నిముషాల్లో బస్సు కదలక పోతే, అద్దాలు పగల కొడతాం, టైర్లు పంచర్ చేస్తాం— అసలు బస్సునే తగల బెడతాం!" విద్యార్థి నాయకుడికి సపోర్టు యిచ్చారు అందరూ

"పోనీ"గదిమాడు పెళ్ళికొడుకు తండ్రి.

"ఆయన ఆలస్యానికి బస్సేం చేసింది సార్!"

"బస్సునే కాదు ఆయన్నుకూడా ఒక పట్టు పడతాం. రానీ చూద్దాం. మమ్మల్నందర్నీ తన ఒక్కడికోసం కాచుకూర్చోనేలా చేస్తాడా "

"పైకి రిపోర్టు యిద్దాం గురూ ఆయన మీద. పెద్దాళ్ళ బ్రతుకులన్నీ బయట పడతాయి!"

"అంతే - అంతే."

"ఉండండి సార్ - ఆయన వస్తున్నారు."

"రానీవయ్యా- ఆయన్ని నుంచోపెట్టి నాలుగూ దులిపేద్దాం."

"అవును రానీండి గురూగారూ- మనిషిని పట్టుకుని నానా చీవాట్లూ వేద్దాం!" విద్యార్థి ఆవేశంగా అన్నాడు.

సన్నగా బక్కపలచగా వున్న ఒక వ్యక్తి అక్కడికి వచ్చాడు.

కండక్టర్ ఆయన్నిచూసి "నమస్తే సార్!" అన్నాడు.

ఆయన తలవూపి, బస్సు ఎక్కాడు.

వున్నారు. భార్యా భర్తలు. చిలకా గోరిం కల్లా వున్నారు. ఆమె ఒళ్ళో అందాలొలికిస్తున్న బొమ్మలా - పిల్లాడు ముద్దుగా వున్నాడు. వాళ్ళిద్దరూ సన్న సన్నగా మాట్లాడుకుంటున్నారు. మధ్య మధ్యలో నవ్వుకుంటున్నారు. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే తనకు ముచ్చటేసింది.

దంపతులు అన్యోన్యంగా వుండాలి. ఆదర్శప్రాయులుగా మెలగాలి. అందుకు యిరువురి హృదయాలు ఏకం కావాలి. కల్మషంలేని మనస్సులు అయస్కాంతాల్లా ఆకర్షించుకుని ఒకటయిపోతాయి.

వాళ్ళిద్దర్నీ మనస్సులోనే అభినందించాడు.

రవి ఒకసారి బయటకు తొంగి చూసాడు. డిపో ప్రయాణీకులతో సందడిగా వుంది.

కొద్ది సేపట్లో బస్సు కదిలింది.

"చలిగాలి తగులుతుంది. బాబుకు స్వెట్టరు వేయి" - పిల్లాడ్ని ఆమె ఒడిలోంచి తన చేతుల్లోకి తీసుకున్నాడతను.

ఆమె సంచిలోంచి స్వెట్టరు తీసింది. బాబుకు తొడగి, తిన ఒడి లోనికి తీసుకుంది బుగ్గలాడిస్తూ వాడి మొహంలోకి చూసి నవ్వింది.

వాడూ నవ్వాడు.

వాడి బోసి నవ్వులో ముత్యాల వాన కురుస్తుంది.

ఆమె మాతృ హృదయం పరవశించింది. అతని కన్నుల్లో గర్వం తొంగి చూసింది.

నిజమే! భార్యా భర్తలకు తృప్తినిచ్చేది, అనుబంధాన్ని పదిల పరిచేది - సంతానమే!

ఆ ముగ్గుర్ని అలా చూస్తూ వున్న రవి మస్తిష్కంలో వర్మ మెదిలాడు.

"సంతానం లేకపోతే భార్యాభర్తల మధ్య పొత్తు పొసగదు. బ్రతుకు కృత్రిమమైన బాటల్లో నడుస్తూ జీవితం నరకప్రాయ మవుతుంది. పటిష్టమయిన వివాహ బంధానికి ఆధారం పిల్లలు. ఆ పిల్లల వలనే స్త్రీ జీవితానికి సార్థకత."

ఈ మాటలు రెండు నెలల క్రితం వర్మ రవితో అన్నాడు.

* * *

వర్మ మెడికల్ రిప్రజెంటిటీవ్. వృత్తిరీత్యా ఒక వూరూ ఒక వాడంటూ లేకుండా అన్ని వూళ్లూ తిరిగేస్తూ, అన్ని రుచులకు అలవాటు పడ్డాడు. అంతగా కలవాడు కాక పోయినా జీవితాన్ని జల్సాగా గడిపేందుకు కొద్దో గొప్పో వున్నవాడు. తల్లీదండ్రులకు ఒక్కడే కొడుకు. "వైన్" లేక పోయినా వుండ గలడు, కానీ "వుమెన్" లేకుండా తనకు రోజులు గడిచేవి కావు. యవ్వనాన్నీ హుషారుగా ఖర్చు చేస్తూ జాలీగా బ్రతికేస్తున్న వర్మను వీలైనప్పుడల్లా రవి మెడికల్ చెకప్ చేసి మందులు, సలహాలు యిస్తూ వుండేవాడు. చిల్లర తిరుగుళ్లు మానేసి పెళ్ళి చేసుకుని బుద్ధిగా వుండమని చాలాసార్లు చెప్పి చూశాడు.

వర్మ నవ్వి వూరుకునేవాడు.

కాలం ఎప్పుడూ ఒకేలా వుండదు.

మనుష్యులలో మార్పును తెస్తుంది.

కాకపోతే! వర్మ విషయంలో ఆ మార్పు తల్లి దండ్రుల వత్తిడి వలన

వచ్చింది. ఆ వత్తిడి వలనే అతను పెళ్ళికి ఒప్పుకోక తప్పలేదు.

పెళ్ళంటే ఎగిరి గంతేయాల్సిన రోజుల్లో వర్మ దిగులుపడి వుండటం రవికి చిత్రంగా వుంది. కారణ మేమిటో చెప్పమని నిగ్గతీసి అడిగాడు.

వర్మ నేల చూపులు చూస్తూ, నాకీ పెళ్ళి యిష్టం లేదన్నాడు,

"ఏ! అమ్మాయి నచ్చలేదా!"

"అబ్బే! అదేం లేదు. అమ్మాయి బాగుంటుంది. నలగని మల్లె పువ్వులా, వెన్నెల పోత పోసి చెక్కిన సజీవ శిల్పంలా వుంది."

"మరింకేం?"

"రవీ! నా గురించి అంతా నీకు తెలుసు. నేను చెడు తిరుగుళ్ళకు అలవాటుపడి అందిన చోటల్లా ఆనందాన్ని అనుభవిస్తూ, యవ్వనాన్ని పంచుకుంటూ వచ్చాను. నా వలన ఆమె సుఖ పడుతుందనే ఆశ నాకు లేదు. ప్రతి స్త్రీ తన చల్లని ఒడిలో పచ్చని పాపాయికి జీవితాన్ని పంచి యిస్తూ ఎనలేని అనుభూతిని పొందుతుంది. కానీ నన్ను చేసుకుని ఆమె తల్లి కాగలదా?"

నిరాశగా నిట్టూర్చాడు.

రవి కనుబొమలు ముడిపడ్డాయి. వర్మ కళ్ళల్లోకి సూటిగా చూసాడు. తను చూడలేక, కళ్ళు త్రిప్పేసుకుని, తల వంచుకున్నాడు.

"నీకా అనుమానం ఎందుకొచ్చింది?" అడిగాడు రవి.


"నాలాగే చెడు తిరుగుళ్ళకు అలవాటు పడి జీవితంలో ఓడిపోయిన వాళ్ళని, నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన ప్రబుద్ధులను చాలా మందిని చూశాను. సంతానం లేని స్త్రీ జీవితం తృప్తిగా వుండదు పిల్లలు లేని భార్యాభర్తల మధ్య పొత్తు పొసగదు.' బ్రతుకు కృత్రిమ బాటల్లో నడుస్తూ జీవితం నరక ప్రాయమవుతుంది. పటిష్టమయిన వివాహ బంధానికి ఆధారం పిల్లలు. ఆ పిల్లలవలనే స్త్రీ జీవితానికి సార్ధకత."

ఆవేశంగా జుట్టును పీక్కుంటున్న వర్మను చూసి రవీంద్ర బిగ్గరగా నవ్వి, "ఒరేయ్! ఫూల్! వయస్సులో తిరిగినంత మాత్రాన పిల్లలు పుట్టరని ఎవర్రా చెప్పింది నీకు? నీకా— భయం వద్దు. డోంట్ వర్రీ! వైద్యశాస్త్రం మన వూహాలకు అందని పరిధుల మేరా ఎదిగింది. నీవేదో వూహించుకుని బంగారంలాంటి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. నీకు పిల్లలు పుడతారనే నమ్మకం నాకుంది. సర్టిఫై చేస్తున్నాను. జరిగినదంతా మర్చిపోయి ముందు జరగాల్సింది ఆలోచించు. జీవితం ఓ రంగుల కల ఇంతవరకు నీది తాడూ— బొంగరము లేని జీవితం. ఇకముందు అన్నీ సమకూరబోతున్నాయి. క్రమబద్ధమయిన జీవితం ఏర్పడబోతుంది. నీవు కుదురుగా వుండి, నిన్ను నమ్ముకుని వచ్చిన ఆ అమ్మాయికి నిజాయితీ తోడుగా నిలచి జీవితాన్ని నందనవనంగా మార్చుకో రే! హుషారుగా వుండు."

భుజం తట్టాడు రవీంద్ర.

* * *

పెళ్ళి పందిట్లో క్షణక్షణానికి సందడి పెరిగిపోతుంది. ఒక ప్రక్క మంగళ




వాయిద్యాలు, మరో ప్రక్క ఆడ పెళ్ళి వారి హడావుడి. చిన్న పిల్లల ఏడ్పులు. పెద్దవాళ్ళ అరుపులు. చీరల గరగరలు. బెల్‌బాటమ్స్ నిగనిగలు. వేడి చూపుల తళతళలు. కొంటె చూపుల మిలమిలలు.

—అంతా ఎవరి పనుల్లో వారున్నారు.

చాలాసేపట్నుంచి ఒకతను హడావుడిగా అటూ యిటూ తిరుగుతున్నాడు. వయస్సు నలభై పైగా వుంటుంది. అతన్ని ఎక్కడో చూసినట్లనిపిస్తుంది రవికి. కానీ, ఎక్కడ చూసిందీ గుర్తుకు రావటం లేదు. అయినా ఆలోచిస్తున్నాడు.

వర్మ పెళ్ళి పీటలపై కూర్చుని వున్నాడు. హుందాగా గంభీరంగా వున్నాడు. పైపంచె జారిపోతూ వుంటే ప్రక్కనే ఎవరో సర్దుతున్నారు.

పురోహితుడు మంత్రాలు వల్లిస్తున్నాడు.

మంగళ వాయిద్యాలు మారు మ్రోగుతున్నాయి.

రవి ఆలోచనల్నుండి తేరుకోవటం లేదు. అతన్ని తనెక్కడ చూసిందీ గుర్తుకు రావటం లేదు.

"ఒరేయ్! మనవాడు మంచి లక్కీ ఫెలో. అందమయిన కుందనపు బొమ్మ దొరికింది" చెవిలో గొణిగాడు మిత్రుడు శశి.

ఆలోచనల్లనుండి తేరుకుని అటు చూశాడు. పెళ్ళికూతుర్ని తీసుకొస్తున్నారు. మెల్లగా నడిపించుకుంటూ తీసుకుని వచ్చి, వర్మ ప్రక్కనే కూర్చోబెట్టారు. సిగ్గుతో తల వంచుకుంది. అమ్మలక్కలు ముసిముసిగా నవ్వుకున్నారు.

ఫోటోగ్రాఫర్ ఫ్లాష్ కెమేరాను క్లిక్ మనిపించాడు. రవి ఆమెను పరీక్షగా చూసాడు.

ఒక్కసారి గుండె ఝల్లుమంది.

అతన్ని ఎక్కడ చూసిందీ యిప్పుడు గుర్తుకు వచ్చింది. అతను సుశీల తండ్రి.

*  *  *

సరిగ్గా రెండేళ్ళ క్రితం తనూ, తన భార్య డాక్టరు అరుణ డిస్పెన్సరీ తెరిచిన తొలి రోజుల్లో అతను హడావుడిగా పరుగెత్తుకుంటూ వచ్చాడు.

'నా బిడ్డ ప్రాణాలు కాపాడండ'ని అరుణ చేతులు పట్టుకున్నాడు. 'మీకు ఎంత డబ్బు కావాలన్నా యిస్తాను. నా బిడ్డ నాకు దక్కేలా చేయండ'ని ప్రాధేయ పడుతున్నాడు.

అంతలో

ఇద్దరు వ్యక్తులు ఓ అమ్మాయిని ఎత్తుకుని తీసుకు వచ్చారు. కోమాలో వుంది. వళ్ళు నల్లబడిపోతోంది.

వెంటనే అరుణ ఆమెను ఆపరేషన్ థియేటర్లోకి తీసుకు వెళ్ళింది.

అతను జరిగినదంతా తనకు వివరంగా చెప్పాడు. ఆమె అవివాహిత. పేరు సుశీల. యవ్వనపు తొందరలో తప్పటడుగు వేసింది. అతి గారాబంగా పెంచిన తండ్రికీ విషయం తెలిస్తే మండిపడతాడని తల్లి చాటుగా నాటు మందు తినిపించింది. కడుపులో నొప్పిగా వుంటే— ఆ బాధ భరించలేక తల్లికి చెప్పుకుందామనుకుని మేడమీద నుంచి వస్తూ కాలుజారి మెట్ల మీదనుండి దొర్లిపడింది. గర్భాశయానికి బలమైన గాయం తగిలింది.

అరుణ మృత్యువుతో పోరాడి ఆమెకు ప్రాణదానం చేసింది. కానీ, గర్భసంచి తీసివేయక తప్పలేదు.

*  *  *

శాశ్వతంగా మాతృత్వాన్నికోల్పోయిన సుశీల యిప్పుడు సురేఖగా వర్మ ప్రక్కన పెళ్ళికుమార్తెగా కూర్చుని వుంది.

మంత్రాలు, మంగళవాయిద్యాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి.

మంగళ సూత్రధారణ జరుగుతుంది.

అక్షింతల వాన కురుస్తుంది. అంతా ఆశీర్వదిస్తున్నారు.

రవి చేతిలోని అక్షింతలు తన్ను వెక్కిరిస్తున్నాయి. మనస్సు అస్తవ్యస్తంగా పడి వుంది. ఆలోచనల్తో బుర్ర వేడెక్కిపోతుంది. వర్మ మాటలు పదేపదే చెవుల్లో గింగురమంటున్నాయి.

పిల్లలవలనే స్త్రీ జీవితానికి సార్ధకత సార్ధకత.

సార్ధకత సార్ధకత.

పటిష్టమైన వివాహబంధానికి ఆధారం.

పిల్లలు పిల్లలు పిల్లలు.

భార్యాభర్తలకు తృప్తి నిచ్చేది. అనుబంధాన్ని పదిలపరిచేది— సంతానమే! .. సంతానమే! సంతానమే!

రవికి తల తిరుగుతుంది. మనస్సెవరో నలిపేస్తున్నట్లనిపిస్తుంది. ఎలుగెత్తి అరవాలనిపిస్తుంది. ఈ పెళ్ళి ఆపుచేయాలనిపిస్తుంది.

కానీ, గొంతు పెగలటం లేదు.

వధూవరులు దండలు మార్చుకున్నారు. ఒకరిమీద ఒకరు తలంబ్రాలు పోసుకుంటున్నారు.

రవి నిశ్చేష్టుడయి చూస్తూ వున్నాడు.

పెళ్ళి జరిగిపోయింది!!!??? ★